మీకోసం పని చేసే వారిని గెలిపించాలి

- జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు : మీకోసం పని చేసే నాయకులను రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా , ఎంపీలుగా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధి గూడెంచెరువు పంచాయతీలోని అంజనాపురం, హనుమద్‌గిరి రాజీవ్‌నగర్ కాలనీ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలన్నారు. తాను నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి దగ్గరికి వెళ్లి.. వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం చేశామన్నారు. ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర ఆగస్టీన్ రాజు, సర్పంచ్ మజ్జారి నాగేశ్వరి, వెంకటరమణ, సంజీవ రాయుడు, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంక్షేమ ప్రభుత్వానికి ఓటు వేయండిముద్దనూరు:

సంక్షేమ ప్రభుత్వానికి ఓటు వేయండి

ముద్దనూరు : రాష్ట్రంలో పేదల సంక్షేమానికి పాటుపడిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ఓటు వేయాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రాజులగురువాయిపల్లె గ్రామంలో మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డితో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, నాయకులు నవీన్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, శ్రీరాములరెడ్డి, మోహన్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, బాలిరెడ్డి, శంకర్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెద్దముడియం : ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎర్రగుంట్ల : ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి

అర్హతే ప్రామాణికంగా పథకాలు

కొండాపురం : కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దత్తాపురం గ్రామంలో ఆయనతో పాటు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్(లేపాక్షి) చైర్ పర్సన్ బడిగించల విజయలక్ష్మి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయం వ్యవస్థను తీసుకువచ్చి వలంటీర్‌తో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందించిన ఘనత సీఎం వైఎస్ జగనన్నకే దక్కుతుందన్నారు. చేనేత కుటుంబాలకు ఏడాదికి రూ.24 వేల చొప్పున అందజేశారన్నారు. సీఎం జగనన్న చేనేతల కుటుంబాలకు పెద్దపీట వేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు చింతరాజారెడ్డి, కనీస వేతనాల కమిటీ చైర్మన్ ఒంటెద్దు రఘునాథరెడ్డి, గిరిధర్‌రెడ్డి, చంద్రశేఖర్ శివారెడ్డి, స్థానిక నాయకులు వాసుదేవారెడ్డి, యల్లాల సుదర్శన్‌రెడ్డి, యల్లాల శేఖర్‌రెడ్డి, అల్లం సత్యం, అశోక్‌రెడ్డి, ప్రతాప్‌యాదవ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం

పెద్దముడియం : జనరంజక పాలన అందించిన జగనన్నను మళ్లీ సీఎం చేద్దామని జమ్మలమడుగు మార్కెట్ యార్డు చైర్మెన్ పి.వి.రమణారెడ్డి తెలిపారు. ఆయన మండలంలోని పెద్దపసుపుల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గడప గడపకు వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వై.కిరణ్‌కుమార్‌రెడ్డి, సర్వేష్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కె.రఘునాథరెడ్డి, చిన్న చెన్నారెడ్డి, ఎమ్.మధుసూదన్‌రెడ్డి, శివారెడ్డి, ఎల్.శ్రీనివాసులరెడ్డి, టి.సంజీవరెడ్డి, చిన్న రాంపుల్లారెడ్డి, పి.పవన్‌కుమార్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

ఎర్రగుంట్ల : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డిలను గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి కోరారు. ఎర్రగుంట్ల పట్టణం 3వ వార్డులోని వినాయకనగర్, సున్నపుబట్టీల వీధి, సుందరయ్య కాలనీల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చంద్రకళ, కౌన్సిలర్ భాస్కర్, ఆ వార్డు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు జగనన్నతోనే సాధ్యం

జమ్మలమడుగు రూరల్ : రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మైలవరం ఎంపీపీ చేరెడ్డి సావిత్రి అన్నారు. మైలవరం మండలంలోని రేగడిపల్లె, కమ్మవారిపల్లె, కల్లుట్ల, ఎ.కంబాలదిన్నె గ్రామాల్లో వైఎ స్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మహాలక్ష్మి, మండల కన్వీనర్ గైబు బాషా, ఆనంద్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, రామాంజనేయులు, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, మోహన్‌రెడ్డి, రామాంజనేయ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ముద్దనూరు: రాజులగురువాయిపల్లెలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి



కొండాపురం : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి



మైలవరం మండలంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

క్లుప్తంగా

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

ప్రొద్దుటూరు : స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ బూత్‌లో సోమవారం 772 ఓట్లకుగాను 714 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 92.49 శాతం ఓటింగ్ నమోదైంది.

మరో అవకాశం

పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఓటు వేయని ఉద్యోగులకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మరో అవకాశాన్ని కల్పించినట్లు ఎన్నికల రిటరినింగ్ అధికారి కె.కౌసర్‌బాను ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7, 8 తేదీల్లో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ బూత్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చునని ఆమె పేర్కొన్నారు.

627 మంది..

జమ్మలమడుగు : నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ రెండో రోజు కొనసాగింది. సోమవారం 722 మంది ఓటింగ్‌లో పాల్గొనాల్సి ఉండగా 627 మంది పాల్గొన్నట్లు రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక బాలుర జూనియర్ కాలేజీ ప్రాంగణంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు.

ఓటు ఫ్రం హోం



జమ్మలమడుగు : ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధురాలు


ప్రొద్దుటూరు : ఓటు ఫ్రం హోం విధానం ద్వారా నియోజకవర్గంలోని 105 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 114 ఓట్లకు గాను 105 మంది ఓటు వేశారు. వీరిలో 85 ఏళ్లు నిండిన వారు 64 మంది, దివ్యాంగులు 41 మంది ఉన్నారు. 92.11 శాతం పోలింగ్ నమోదైంది.

జమ్మలమడుగు : నడవలేని, వయో వృద్ధులకు వారి ఇళ్ల వద్దకు వెళ్లి ఓటింగ్ నిర్వహించారు. మొత్తం 102 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

అన్నదానం

ప్రొద్దుటూరు : పట్టణంలోని యాచకులు, సాధువులు, వృద్ధులకు ప్రాణదాత సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సేవా సమితి చైర్మన్ సునీల్ కుమార్ మాట్లాడుతూ యలిగిండ్ల సన్వి పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు యలిగిండ్ల రాజశేఖరరాజు, శ్రావణి, తాత పిచ్చిరాజు, నాయనమ్మ పద్మావతి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో నారాయణ రెడ్డి, లాయర్ సుమంత్, రాజు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎస్పీ మురళీధర్

ప్రొద్దుటూరు : ఈనెల 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ మురళీధర్ తెలిపారు. సోమవారం స్థానిక శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అర్కటవేముల హరినారాయణ, కోఆర్డినేటర్ గౌరీశంకర్, ఎన్‌సీసీ ట్రైనర్ దావీదు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం



ప్రొద్దుటూరు : రోడ్‌షో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : ప్రజా సంక్షేమం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ఆయన ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో సోమవారం రోడ్ షో నిర్వహించారు. వీధుల వెంట తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1973లో ప్రకాష్‌నగర్ ఏర్పాటైందని అన్నారు. దాదాపు 20 ఎకరాల స్థలంలో పేదలకు అప్పట్లో 352 ప్లాట్లు కేటాయించారన్నారు. క్రమేణా ప్రకాష్‌నగర్ విస్తరించిందని తెలిపారు. కాలనీలో ఇప్పటి వరకు సిమెంటు రోడ్లు, కాలువలు లేవని అన్నారు. తాను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇక్కడికి వచ్చినప్పుడు స్థానికులు ఈ విషయంపై తనను అడిగారన్నారు. మరుసటి రోజు నుంచే అధికారులతో అంచనా వేయించి సుమారు రూ.5 కోట్లతో పనులు చేపట్టానన్నారు. ప్రస్తుతం కాలనీ అందంగా ఉందని తెలిపారు. మన బడి నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సుందరంగా తయారు చేశామన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కృష్ణబలిజ, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకుల వెంకటరమణ, ఎంపీటీసీ శ్రీబాలాజీనివాస్, ఆంధ్రప్రదేశ్ పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కంభం వెంకటేశ్వర్లు, మైనారిటీ నాయకుడు గౌస్, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, మాజీ ఎంపీటీసీ సత్యం, జంగమయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ సతీమణి సమతారెడ్డి ప్రచారం

ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డిని గెలిపించాలని వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి సమతారెడ్డి కోరారు. సోమవారం సోములవారిపల్లె గ్రామ పంచాయతీ ఈశ్వర్‌రెడ్డినగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె ఇంటింటా తిరుగుతూ జగనన్న సుపరిపాలనతో పేదలకు కలిగిన లబ్ధిని వివరించారు. ప్రజా సంక్షేమానికి పాటుపడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మళ్లీ రావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మోపూరు ప్రశాంతి, ఉపసర్పంచ్ మార్తల కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య, ఎంపీటీసీలు గోటూరు బాలగుర్రమ్మ వెంకటేష్, పల్లా లక్ష్మీదేవి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

ఎవరు సాయం అడిగినా చేశాడు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిలను గెలిపించాలని కోరుతూ రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి నంగనూరుపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఎప్పుడు సాయం అడిగినా రాచమల్లు శివప్రసాదరెడ్డి కాదనకుండా చేశారన్నారు. విద్యుత్ షాక్‌తో గొర్రెలు చనిపోతే సాయం చేశాడని, కరోనాలో బ్లాక్ ఫంగస్ ఏర్పడితే ఆర్థిక సాయం అందించారని తెలిపారు. ఊరందరికీ కావాల్సిన కల్యాణ మండపం నిర్మాణానికి రూ.30 లక్షలు సాయం అందించారని చెప్పారు. జగనన్న కాలనీ నిర్మాణం వల్లే ఈ గ్రామంలో భూమి ధరలు పదింతలు పెరిగాయన్నారు. ప్రజలంతా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మీ సాయం ఎప్పటికీ మరువబోమని తెలిపారు. కార్యక్రమంలో యాలం శంకరయ్య, క్రిష్ణపాటి సంధ్య మంజునాథశర్మ, శావలి వెంకటరాముడు, శావలి గంగిరెడ్డి, మేకల గోపి యాదవ్, బైరిగాని నాగమునెయ్య, సిపాయి గుర్రప్ప, డాక్టర్ గుర్రప్ప, బైరిగాని నడిపి గుర్రప్ప, శావలి శివయ్య, బత్తల నాగయ్య, వనిపెంట షరీఫ్, చాపాటి భాస్కర్, మనోహర్, పక్కీర్‌గాళ్ల పెద్ద రామయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు : వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరుతున్న రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీలో 50 మంది యువకుల చేరిక

ప్రొద్దుటూరు : మున్సిపాలిటీ పరిధిలోని 28, 35వ వార్డులకు సంబంధించిన 50 మంది యువకులు స్వచ్ఛందంగా సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. యువకులు పి.భరత్, టి.సుధాకర్, బి.సాయి, ప్రసాద్, సురేంద్ర, కేశవ, విజయ్, చరణ్, మనోజ్, మనోహర్, పవన్, నవీన్ ఫణీంద్ర, అశోక్ తదితరులు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి కౌన్సిలర్లు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్లు ఖాజా, కౌన్సిలర్లు పిట్టా బాలాజీ, పాతకోట మునివంశీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు భీమునిపల్లి నాగరాజు వారికి కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా, కౌన్సిలర్లు

క్లుప్తంగా

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గానికి సంబంధించి రెండో రోజు సోమవారం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ముగిసింది. సోమవారం సెక్షన్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, ఆఫీస్ స్టాఫ్, బీఎల్‌ఓలు, పోలీసు స్టాఫ్, అత్యవసర సిబ్బంది, ఇతర జిల్లాల వారు పోలింగ్‌లో పాల్గొన్నారు. మొత్తం 829 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా పోలింగ్ సమయం ముగిసే సరికి 711 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో ఆదివారం ఓటు వేయలేకపోయిన పీఓ, ఏపీఓ, ఓపీఓ, ఎంఓలు కూడా ఉన్నట్టు పోలింగ్ అధికారులు తెలిపారు.

నేడు అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం

గోపవరం : మండలంలోని రాచాయపేటలో వెలసిన శ్రీఅభయాంజనేయస్వామి 16వ వార్షికోత్సవం మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. బ్రహ్మశ్రీ గానుగపాటి రాజశేఖర్‌శర్మ ఆధ్వర్యంలో హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం, రాత్రికి చెక్కభజన, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం రాత్రి స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

మైదుకూరులో ఉచిత వడుగులు


పిల్లలకు పౌష్టికాహారం, బట్టలు అందజేస్తున్న మతగురువు, ఖాజీ

మైదుకూరు: వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి ఆధ్వర్యంలో సోమవారం మైదుకూరులో ముస్లిం పిల్లలకు ఉచిత వడుగులు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మదనపల్లెకు చెందిన డాక్టర్ మస్తాన్ 103 మందికి వడుగులు చేశారు. వడుగులు చేయించుకున్న పిల్లలకు మదీనా దస్తగిరి ఆధ్వర్యంలో 10 రోజులకు సరిపడా మందులు, పౌష్టికాహారం, జత బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో షాహి మసీదు మత గురువు ఖలీలుర్ రెహమాన్, ప్రభుత్వ ఖాజీ షఫీవుర్ రెహమాన్, అబ్దుల్లా, షఫీఖాజా, జంజం మస్తాన్, కందనూరు షరీఫ్, షాషా పాల్గొన్నారు.

హామీల అమలులో మోదీ సర్కార్ విఫలం


నయవంచన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

బద్వేలు అర్బన్ : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రధాని మోదీ సర్కారు ఘోరంగా విఫలమైందని సీపీఎం పట్టణ నాయకులు ఎం.చిన్ని విమర్శించారు. మోదీ సర్కారు వైఫల్యాలపై సీపీఎం ఆధ్వర్యంలో రూపొందించిన ‘నయవంచన’ పుస్తకాన్ని సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను మోసగించారని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ వంటి హామీలను బుట్టదాఖలు చేశారని దుయ్యబట్టారు. సీపీఎం పట్టణ నాయకులు నాగార్జున, ఆంజనేయులు, రామకృష్ణ, ఇమ్మానియేల్‌పాల్గొన్నారు.

పిడుగుపాటుకు గేదె మృతి


మృతిచెందిన గేదె

బద్వేలు అర్బన్ : బద్వేలు మండలం వీరప్పల్లి పంచాయతీ మల్లంపేట గ్రామంలో సోమవారం పిడుగుపాటుకు గేదె మృతిచెందింది. అలాగే మన్నెంసుధ అనే మహిళ అస్వస్థతకు గురైంది. మల్లంపేట గ్రామానికి చెందిన సుధ సాయంత్రం ఇంటి సమీపంలోని పశువులపాకలో పశువులకు మేత వేస్తుండగా సమీపంలోనే పిడుగు పడటంతో గేదె అక్కడికక్కడే మృతిచెందగా.. సుధ అస్వస్థతకు గురైంది. వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.

ఓటు ఫ్రం హోం పోలింగ్

ప్రొద్దుటూరు : ఓటు ఫ్రం హోం విధానం ద్వారా నియోజకవర్గంలోని 105 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 114 ఓట్లకు గాను 105 మంది ఓటు వేశారు. వీరిలో 85 ఏళ్లు నిండిన వారు 64 మంది, దివ్యాంగులు 41 మంది ఉన్నారు. 92.11 శాతం పోలింగ్ నమోదైంది.

అట్లూరు.. అభివృద్ధి జోరు


అట్లూరులో సచివాలయం, రైతు భరోసా కేంద్రం

- నాడు–నేడు ద్వారా సర్కారు బడులకు మహర్దశ
- కోట్లాది రూపాయలతో రోడ్లకు కొత్త శోభ
- అన్నదాతలను ఆదుకున్న ఆర్బీకే కేంద్రాలు
- ఇంటి ముంగిటే ప్రజావైద్యం

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్

అట్లూరు : అట్లూరు మండలంలో 12 పంచాయితీలు ఉన్నాయి. రూ.28 కోట్ల వ్యయంతో ఏడు సచివాలయాలు. రూ.2.2 కోట్ల వ్యయంతో ఏడు రైతు భరోసా కేంద్రాలు. రూ.1.29 కోట్ల వ్యయంతో ఏడు విలేజ్ క్లినిక్ సెంటర్‌లను నిర్మించారు. సచివాలయాల వ్యవస్థ ద్వారా పాలన సులభతరమైంది. రైతు భరోసా కేంద్రాల్లో అన్నదాతకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అవసరమైన వ్యవసాయ సామాగ్రిని అందిస్తున్నారు. విలేజ్ క్లినిక్‌ల ద్వారా ఆయా గ్రామాలలోనే మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారు.

నాడు-నేడుతో పాఠశాలల అభివృద్ధి

నాడు-నేడు పథకం ద్వారా మండల పరిధిలోని సర్కార్ బడుల్లో అధునాతన సౌకర్యాలు కల్పించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు-8. ప్రాథమికోన్నత పాఠశాలలు -3. కస్తూర్బాగాంధీ పాఠశాలతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రూ.2.11 కోట్లతో అభివృద్ధి చేశారు. అలాగే రెండవ విడతలో 11 పాఠశాలలు రూ.2.84 కోట్లతో రూపురేఖలు మార్చారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలను తలపిస్తున్నాయి.

ప్రభుత్వ ఆస్పత్రికి మహర్దశ

మండల కేంద్రమైన అట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రెండు విడతలుగా రూ.1.20 కోట్లతో నూతన భవనాన్ని నిర్మించారు. దీంతో ప్రాథమిక ఆస్పత్రి కార్పొరేట్ ఆస్పత్రిని తలపిస్తుంది. ఇక్కడ మెరుగైన వసతులతో పాటు అన్ని రకాల రోగాలకు చికిత్స అందిస్తున్నారు. దీంతో రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.

రోడ్లకు కొత్త శోభ

మండల పరిధిలో పలు గ్రామాల ప్రజల ఇరుకిరుకు రోడ్లతో ఇబ్బందులు పడ్డారు. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్లకు మహర్దశ పట్టుకుంది. బైనపల్లి నుంచి కమలకూరు మీదుగా ముత్తుకూరు రోడ్డుకు మూడు కోట్ల రూపాయలతో బీటీ వేశారు. తంబళ్లగొంది తారు రోడ్డు నిర్మాణానికి రూ. 1.80 లక్షలు. బీబీ సాహెబ్‌పేట రోడ్డుకు ఒక కోటి 15 లక్షలు. గుజ్జలవారిపల్లి రోడ్డుకు రూ.1.65 లక్షలు. వరికుంట రోడ్డుకు రూ.1.15 లక్షలు నిధులు మంజూరు చేయడంతో రోడ్లన్నీ తళతళలాడుతున్నాయి.


అట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

నెరవేరిన దశాబ్దాల కల

దశాబ్దాలుగా తెలుగుగంగ పథకంలో అంతర్భాగమైన బ్రహ్మసాగర్ కుడి, ఎడమ కాలువల పనుల్లో ఎలాంటి పురోగతి లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు విడదలయ్యాయి. ఎడమ కాలువకు రూ.8 కోట్లు, కుడికాలువకు రూ.11 కోట్లు నిధులు కేటాయించడంతో పనుల్లో వేగం పెంచారు. పనులు పూర్తి అయితే అట్లూరు మండల ప్రజలకు తాగు, సాగు నీటికి ఎలాంటి ఢోకా ఉండదు.


మాదపూరులో విలేజ్ క్లినిక్ భవనం


అట్లూరు తహసీల్దారు కేంద్రం


అట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.

సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం


దువ్వూరు : ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, శెట్టిపల్లె నాగిరెడ్డి


చాపాడు: ప్రచారం చేస్తున్న మదీనా దస్తగిరి, వైఎస్సార్‌సీపీ నాయకులు

దువ్వూరు : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని, ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఆయనను మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వెంకుపల్లె, ఏకోపల్లె గ్రామాల్లో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, కానాల చంద్రహాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం జగనన్న నిరంతం పాటుపడ్డారని కొనియాడారు. జిల్లా వ్యవసాయల సలహా మండలి చైర్మన్ ఓబుళకొండారెడ్డి, చిరాకి బాషా, కమలాపురంబాలు, వైఎస్సార్‌సీపీనాయకులు కానాల విజయ, సిరిగిరి నాగరాజు, స్టూడియో రాజు, మామిళ్ల గురవయ్య, కందుకూరు దస్తగిరి, రాయుడు, వెంకటేష్, సంగన హరినాథరెడ్డి, బొంతపల్లె సుబ్బారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, మూలపల్లె అబ్దుల్ వహాద్, గోపిరెడ్డి ఓబుళరెడ్డి, జెర్రి హరికృష్ణ, సయ్యద్ అతావుల్లా, సర్పంచ్‌లు చెంద్రాయుడు, రాజగోపాల్‌రెడ్డి, మాబుషరీఫ్, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి మంగళవారం ఉదయం 6 గంటలకు ఎర్రబల్లె, గోవులాపురం, మురళీనగర్‌లో ప్రచారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు.

మోసాల బాబుకు ప్రజలు బుద్ధి చెబుతారు

ఖాజీపేట : ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తనయుడు శెట్టి పల్లి అశోక్‌రెడ్డి అన్నారు. భూమాయపల్లె పంచాయితీలో అశోక్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే సోదరుడు శెట్టిపల్లి చంద్రశేఖర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అందించిన సేవలు ప్రతి ఇంటికి తీసుకెళ్లి, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లుకు విజ్ఞప్తి చేశారు.

సీఎం జగన్‌ను గెలిపించండి

చాపాడు: ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించాలని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి కోరారు. మండలంలోని ఖాదర్‌పల్లెలో సోమవారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఖాదర్‌పల్లె గ్రామంలో ముస్లిం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి, చాపాడు మండల ఎంపీపీ లక్షుమయ్య, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు బొలెరో బాషా కార్యకర్తలతో కలసి గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరిగి త్వరలో జరుగనున్న ఎన్నికలలో ఫ్యాను గుర్తు ఓటేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే పేద ప్రజలందరికీ మంచి జరుగుతుందని మదీనా దస్తగిరి అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జయరామిరెడ్డి, పల్లవోలు రమణయ్య, మహేశ్వర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

మైదుకూరు : వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వైఎస్ అవినాష్‌రెడ్డి, శెట్టిపల్లె రఘురామిరెడ్డిలను గెలిపించాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కోడళ్లు కవితా రెడ్డి, విష్ణు ప్రియారెడ్డి సోమవారం పట్టణంలోని 12, 13 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమైందని, అభివృద్ధి కొనసాగాలంటే తిరిగి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని వారు కోరారు. ప్రచారంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, భరత్ కుమార్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎంఆర్‌ఎఫ్ సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, కౌన్సిలర్ ఇందిరా రమణి, జమాల్, ఖాదర్, నాయబ్ రసూల్, షబ్బీర్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి వలసల వెల్లువ

బ్రహ్మంగారిమఠం: వైఎస్సార్‌సీపీలోకి వలసల వెల్లువ కొనసాగుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాలు, పట్టణాలు తేడా లేకుండా అన్ని చోట్ల వివిధ వర్గాల వారు సైకిల్ దిగి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. మండలంలో సోమిరెడ్డి పల్లె పంచాయతీ, తోట్లపల్లె పంచాయతీలలోని ఎస్సీకాలనీలలో సోమవారం పలు కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తనయుడు ఎస్.అశోక్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్, కడప నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నరసన్నపల్లె ఎస్సీ కాలనీలలో సంటి ఓబయ్య, సిద్దయ్య, పెద్ద ఓబయ్య, పోలయ్యతో పాటు స్థానిక నాయకులు సుబ్బరాజు, గురుమూర్తి, నాగయ్య, ఆంజనేయులుతో పాటు 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. అలాగే తోట్లపల్లె ఎస్సీకాలనీలో 30 కుటుంబాలు స్థానిక సర్పంచ్ రాయపురెడ్డి లక్ష్మిదేవి, ఆమె కుమారుడు నరసింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదలకు అందించిన సంక్షేమ పథకాలు మరువలేనివి అన్నారు. అందువల్ల వైఎస్సార్‌సీపీలోకి వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమాపతి, భాస్కర్‌రెడ్డి, జోగయ్య, ముత్యాల శ్రీనివాసుల రెడ్డి, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు శ్రీరామరాజు, రామయ్య, వెంకటరామిరెడ్డి, వివేకానంద రెడ్డి, గొడ్లవీడు నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

80 కుటుంబాలు చేరిక

ఖాజీపేట: ఏపీఎస్ ఆర్టీసీ కడప రీజనల్ మాజీ అధ్యక్షులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, ముత్తులూరు పాడు నాయకుడు ముమ్మడి వెంకట ఆనంద్‌కుమార్‌రెడ్డి, మల్లె ఓబయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుమారుడు శెట్టిపల్లి అశోక్‌రెడ్డి సమక్షంలో మాజీ సర్పంచ్ కొంగాని రామాంజనేయులు, పోలతల అంకయ్య యాదవ్ సోదరులు, నీలం నాగేష్‌యాదవ్, మల్లెం ఓబయ్య యాదవ్, పాలకుట్టి ఓబులేసు యాదవ్, లొడుగు రమేష్, గంగవరపు చంద్రాయుడు యాదవ్, దవనం ఓబులుతో పాటు 80 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దవనం పుష్పలత, ముమ్మడి శివశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, గాజులపల్లె మోహన్‌రెడ్డి, దవనం గంగాధర్, ముమ్మడి హరినాథరెడ్డి, ఓబుల్‌రెడ్డి, పుల్లూరు శ్రీరాములు, వీరభద్రుడు పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో శెట్టిపల్లె అశోక్‌రెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి

పేదల అభ్యున్నతే జగనన్న లక్ష్యం

బద్వేలు అర్బన్ : పేదల అభ్యున్నతే లక్ష్యంగా గడిచిన ఐదేళ్లలో అందించిన సంక్షేమం కంటే మరింత సంక్షేమం అందించేలా 2024 వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించారని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులోని వినాయక నగర్, వెంకటయ్యనగర్, మైదుకూరు రోడ్డులో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమలు సాధ్యం కానీ హామీలతో చంద్రబాబు ప్రజల వద్దకు వస్తున్నారని కూటమి నేతల మాటలను నమ్మవద్దని సూచించారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేశారని కొనియాడారు. అవినీతి రహిత సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు కేశవరెడ్డి, బంగారుశీనయ్య, వైవీయూ పాలకమండలి సభ్యులు కె.సి.సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, తుమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, బాబ్జీ, వెంకటేశ్వర్లు, శివయ్య, బిజ్జం రమణ, శ్రీనివాస్‌యాదవ్, చెన్నయ్య, అనిల్, చెన్నకృష్ణారెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎంపీ అవినాష్‌రెడ్డి రోడ్‌షో

ఎన్నికల ప్రచారంలో భాగంగా బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 12, 13 వార్డులలోని శివానగర్, మహబూబ్‌నగర్, ముబారక్‌నగర్ ప్రాంతాల్లో మంగళవారం కడప ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ రోడ్‌షో కార్యక్రమం నిర్వహించనున్నట్లు నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.


బద్వేలు అర్బన్ : వెంకయ్యనగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ


పోరుమామిళ్ల : ఇంటింటి ప్రచారంలో డీసీ గోవిందరెడ్డి, నాయకులు


పోరుమామిళ్ల : విశ్వనాథరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు


అట్లూరు : ఈవీఎం నమూనాలతో ప్రచారం చేస్తున్న మల్లికార్జునరెడ్డి

జగనన్న పాలన మళ్లీ రావాలి

పోరుమామిళ్ల : అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న జగనన్న పాలన మళ్లీ రావాలని, అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సుధను గెలిపించాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి కోరారు. సోమవారం ఆయన పట్టణంలోని రంపాడురోడ్, చితానందనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఐదేండ్ల పాలనలో ప్రజల కోసం జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. ఈ ప్రచారంలో పీఆర్ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కల్యాణ చక్రవర్తి, వైస్ ఎంపీపీలు సీఎం బాషా, రాజశేఖర్, జేఏసీ కన్వీనర్ రమణారెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులు లక్ష్మి నారాయణరెడ్డి, రాజీవ్‌బాషా, ఎంపీటీసీలు ఇస్సాక్, గురప్ప, శివయ్య, నరసింహులు, గురయ్య, నాయకులు రవిచంద్రారెడ్డి, గంగయ్య, సంగా వీరయ్య, మస్తాన్, శివయ్య పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో భారీ ర్యాలీ

పట్టణంలో సోమవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వేలాదిమంది పార్టీ జండాలతో బాణసంచా కాల్చుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణంలో తంబాబావివీధి నుంచి ఉద్దికట్ట, వైశ్యాబజార్ మీదుగా అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. దారి పొడవునా మహిళలకు ఈవీఎం నమూనాలను తీసికెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలో విశ్వనాథరెడ్డి చూపించారు. అవినాష్‌రెడ్డి, డాక్టర్ సుధలకు మొదటి ఫ్యాన్ గుర్తు చూపించి, వారితోనే బటన్ నొక్కించారు. బద్వేలు నియోజకవర్గానికి వచ్చిన నిధులు, జరిగిన అభివృద్ధిపై కరపత్రాన్ని ప్రతి ఇంటికి అందజేశారు. దారిలోని మసీదుల్లో ప్రార్థనలు చేశారు. ఈ ప్రదర్శనలో విశ్వనాథరెడ్డిని భారీ గజమాలతో సత్కరించారు. చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలు నమ్మవద్దని, అక్కాచెల్లెమ్మలు, అవ్వాతాతలు, రైతులు జగనన్న సంక్షేమ పథకాలు మరచిపోకూడదని విశ్వనాథరెడ్డి సూచించారు. ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

కలసపాడు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కడప పార్లమెంటు అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధలను ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని తెల్లపాడు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం, మతం, పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పథకాలను అందించారన్నారు. ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని, తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని కోరారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఏనాడు పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. మళ్లీ మోసపూరిత హామీలతో ప్రజల వద్దకు వస్తున్నారని, వారి మాటలను నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, సుదర్శన్, నారాయణ యాదవ్, చిత్తారాజశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, బి.నారాయణరెడ్డి, డి.నారాయణరెడ్డి, జయన్న, కొండారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

జోరుగా వైఎస్సార్‌సీపీ ఇంటింటి ప్రచారం

అట్లూరు : వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. అట్లూరు బీసీకాలనీ, పునరావాసకాలనీలలో స్థానిక నాయకుడు బోవిళ్ల చిన్నసూరారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ మాధవరెడ్డి, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలమునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సర్పంచ్ యల్లమ్మ, స్థానిక వైఎస్సార్‌సీపీ మండల నాయకులు భాస్కర్‌రెడ్డి, సిద్ధవటం పెంచల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఈవీఎం నమూనాలతో సచివాలయాల మండల కన్వీనర్ మన్నెంమల్లికార్జునరెడ్డి సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ఈవీఎం నమూనాలను తీసుకెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఎలా ఓటు వేయాలో వివరించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ రోడ్‌షో

గోపవరం : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి మంగళవారం రోడ్‌షో నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఉదయం 7 గంటలకు శ్రీనివాసపురంలో రోడ్‌షో ప్రారంభమై బేతాయపల్లె, రాచాయపేట, బుచ్చనపల్లె మీదుగా బ్రహ్మణపల్లె వరకు రోడ్‌షో కొనసాగుతుందన్నారు.